RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 261 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం ,7 - ఫిబ్రవరి 2024

## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై

## సింగపూర్ కంపెనీ ఆసక్తి..



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సచివాలయంలో పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయి పర్యటనల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయిలోని పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ

తరువాయి 3 లో...

## ఏఎన్‌యూ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్-2024 నోటిఫికేషన్ విడుదల..




గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరానికి గానూ డాక్టర్ వైఎ-స్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో సెల్ఫ్ సపోర్ట్ విధానంలో బీటెక్‌ంఎంటెక్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు %ూచీఖజుజు%-2024 నోటిఫికేషన్ విడుదల చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరానికి గానూ డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో సెల్ఫ్ సపోర్ట్ విధానంలో బీటెక్‌ంఎంటెక్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు %ూచీఖజుజు%-2024 నోటిఫికేషన్ విడుదల చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ విభాగాలలో ఈ కోర్సు అందుబాటులో ఉంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 510 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు కనీసం 45% మార్కులతో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో 10ం2లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తు సమయంలో ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.1200, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.1000 చెల్లించాలి. ప్రవేశ పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్, కౌన్సెలింగ్ ఆధారంగా సీటు కేటాయిస్తారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, కడప, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్ పరీక్ష కేంద్రాలు ఉంటాయి. ఎంపిక విధానం ఎలా ఉంటుందంటే.. రాత పరీక్ష కేవలం ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే ఉంటుంది. ప్రశ్నాపత్రంలో మొత్తం 100 ప్రశ్నలు ఉంటాయి. మ్యాథ్స్ సబ్జెక్ట్ నుంచి 40 ప్రశ్నలు, ఫిజిక్స్ సబ్జెక్ట్ నుంచి 30 ప్రశ్నలు, కెమిస్ట్రీ సబ్జెక్ట్ నుంచి 30 ప్రశ్నలు అడుగుతారు. 90 నిమిషాల వ్యవధిలో పరీక్ష రాయవల్సి ఉంటుంది.

## మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గతంలో 503 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. కొత్తగా పోస్టులను మంజూరు చేయడంతో వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. అయితే ఈ పోస్టులకు సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలా..? లేదా.. పాత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేసే దిశలో టీఎస్‌పీఎస్సీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గానూ గతేడాది జూన్ 11వ తేదీన టీఎస్‌పీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే కోర్టు ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు

## హైదరాబాద్ మనకు లేకపోవడం వల్ల

# 1.30 లక్షల కోట్లు నష్టపోయాం..

### ఏపీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

వాస్తవ తెలంగాణ న్యూస్ : హైదరాబాద్ నగరం లేకపోవడం వల్ల పదేండ్లలో రూ.1.30 లక్షల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. పవర్ హౌస్ లాంటి నగరం తమకు లేకపోవడం వల్లనే వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజనతో పాటు ప్రత్యేక హెూదా, రాజధాని అంశాలపై ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లు కలిసికట్టుగా ఉండి హైదరాబాద్ నగరాన్ని నిర్మించుకున్నామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. అది ఆర్థికపరంగా ఒక పవర్ హౌస్ లాంటిది అని చెప్పారు. ప్రతి రాష్ట్రానికి ఒక ఎకనామిక్ పవర్ హౌస్ ఉండాలని అన్నారు. ప్రతి రాష్ట్రానికి హైదరాబాద్,



తరువాయి 3 లో...

## జగన్ పాలనలో పోలీసులకూ భద్రత కరువు : చంద్రబాబు



అమరావతి : ఏపీలో పోలీసులకూ భద్రత కరువయిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. అన్నమయ్య జిల్లాలో స్మగర్ల దాడిలో పోలీసు ఉద్యోగం చేస్తూ విధుల్లో ఉన్న గణేశ్‌ను హతమార్చడం బాధాకరమని పేర్కొన్నారు. గణేశ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మగ్లర్లకు టికెట్లిచ్చే జగన్ ప్రభుత్వంలో ఎవరికి భద్రత లేదని విమర్శించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**-రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్**

రామంతపూర్, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ):ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారెంటీ అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద రెండు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా మంగళవారం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ రామంతపూర్ ఇంద్ర నగర్ లో ప్రతి ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అందే విధంగా విద్యుత్ శాఖ అధికారులను నేరుగా లబ్ధిదారు ఇంటింటికి తిరిగి ఆధార్ కార్డులు రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను విద్యుత్ సిబ్బందికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి రఫీక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజులు సమయంలో పూర్తి చేస్తుందని వెల్లడించారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలను గ్యారంటీలకు అమలుకు రేవంత్ సర్కార్ అవసరమైన కార్యక్రమాలు రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిమ్ సందీప్ , ఆదినారాయణ, పబ్బు గణేష్ , సూర్య , సుధాకర్, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అయోధ్య ప్రసాదాన్ని అందజేసిన బి ఆర్ ఎస్ నేత సారయ్య



ఉప్పల్, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సారయ్య ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని మంగళవారం కలిసి అయోధ్య నుండి తీసుకువచ్చిన విగ్రహం ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని సారయ్య కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు సంక్షేమ సంఘం నాయకులు చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ ను పరిశీలించిన బిజెపి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి





భువనగిరి, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ): భువనగిరిలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాన్ని రాష్ట్ర బిజెపి మహిళ అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి మంగళవారం పరిశీలించారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి బలవన్మరణానికి గల కారణాలపై అధికారులను డాక్టర్ శిల్పారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పోలీసులను కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారానికి పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



## -ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన రామకృష్ణ

ఉప్పల్, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టకు భంగం కలిగించేలా పరువు నష్టం కలిగించే ప్రకటనలను పోస్ట్ చేసిన భరత్‌నగర్‌కు చెందిన గోరేగే ఐలేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ఉప్పల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎలక్షన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సోషల్‌మీడియాలో పెద్దఎత్తున ప్రచారం చేస్తూ ఆయనపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేస్తున్నారని, సైబర్ స్పేస్ రాష్ట్రానికి అవమానకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఫోటోను మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రకటనలతో ముఖ్యమంత్రి ప్రతిష్టను దెబ్బతీసేందుకు సోషల్ మీడియాలో ఇంటర్నెట్ – సోషల్ మీడియా లో చేస్తున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు రామకృష్ణ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ముఖ్య మంత్రితో ఉన్న ఫోటోని ప్రచురించి, స్థలం, జాతి ప్రాతిపదికన వివిధ వర్గాల మధ్య పరోక్షంగా శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని కృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశార అని రామకృష్ణ వివరించారు. దురుద్దేశపూర్వకంగా చేసిన చర్యలు వివిధ పార్టీల భావాలను ఆగ్రహానికి గురిచేసేలా ఉన్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రిని ఉద్దేశ్యపూర్వకంగా అవమానించారని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. ముఖ్యమంత్రి ప్రతిష్టకు ప్రతిష్టకు భంగం కలిగించి న గొరిగి ఐలేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిపై ప్రచారానికి పాల్పడిన దానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులకు అందజేసినట్లు రామకృష్ణ తెలిపారు.

# రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ భేషరతుగా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి



**-ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్**

హబ్సిగూడ, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ముందు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ మేరకు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల బాల్కా సుమన్ వాడిన దుర్మార్గమైన పదజాలం తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పార్టీకి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ డిమాండ్ చేశారు. తక్షణమే ఉప్పల్ , ఓయూ పోలీస్ స్టేషన్ లలో ఎఫ్ఐఆర్ చేయాలని ఓయూ ఎస్ హెచ్ ఓ ఆంజనే-యులు , ఉప్పల్ అడ్మిన్ మధుసూదన్ నన్ను కలిసి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని కోరారు. ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ , హబ్సిగూడ డివిజన్ జనరల్-



సెక్రెటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా), మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ



సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ ,డివిజన్ నాయకులు ఉప్పల్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ ముదిరాజ్ ,డివిజన్ ఉపాదక్షులు నర్సింహ ,చింతల బాబు , నర్సింగ్ రావు, హబ్సిగూడ సెక్రటరీ షేక్ షబ్బీర్ , శివరాజ్ ,రఘు,భాను, భాస్కర్, రాఘవేంద్ర ప్రసాద్, సాయికుమార్, సుమన్ నాయక్,టింకూ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం



**-హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ ఆధ్వర్యంలో**

హబ్సిగూడ, ఫిబ్రవరి 6 (వాస్తవ తెలంగాణ ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ ,హబ్సిగూడ డివిజన్ జనరల్–సెక్రెటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా), ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ ,డివిజన్ నాయకులు ఉప్పల్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ ముదిరాజ్ ,చింతల బాబు , నర్సింగ్ రావు, హబ్సిగూడ సెక్రటరీ షేక్ షబ్బీర్ ,శివరాజ్ ,రఘు, రాఘవేంద్ర ప్రసాద్, సాయికుమార్, సుమన్ నాయక్,టింకూ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే వన్ గా తీర్చిదిద్దాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## -అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే





కాప్రా, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ):అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం కాప్రా మున్సిపల్ కార్యాలయం లో కాప్రా డివిజన్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిటైర్డ్ సిఐ ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చిలుకానగర్, ఫిబ్రవరి 6 ( వాస్తవ తెలంగాణ ): రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ చిలుకా నగర్ డివిజన్ కి చెందిన రిటైర్డ్ సీఐ లక్ష్మి నారాయణ ను మంగళవారం వారి ఇంటికి వెళ్ళి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ ,మాస శేఖర్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భారీ వాహన ర్యాలీ

**కాళ్లకల్ లో గాజ మలతో ఘణ స్వాగతం పలికిన చిట్కుల మహిపాల్ రెడ్డి**



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సిద్దిపేట జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా చలో సిద్దిపేట కార్యక్రమం లో హైదరాబాద్ నుండి మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాహన ర్యాలీగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్సి, ఎమ్మెల్యే రోహిత్ రావు తదితరులు బయలుదేరగా వారికి రాష్ట్ర సర్పంచ్ ల తాజా మాజీ కన్వీనర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తల సమక్షంలో కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం వద్ద గజమాల తో స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని కొనసాగించారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ అనుబంధ యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు. అంతకుముందు నర్సారెడ్డి సమక్షంలో మనోహరాబాద్ మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమం లో నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకర్పల్లి పిఎస్ లో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ పై ఫిర్యాదు



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిధిలో నీ పోలీస్ స్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని శంకర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్పల్లి పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ పై కేసు నమోదు చేయాలని శంకరపల్లి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై చెప్పు చూపించి మాట్లాడడంతో నే బాల్కన్ సుమన్ సంస్కారం ఏంటో అర్థమైందని ఫైర్ అయ్యారు మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేకుంటే లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ అప్ప, కృష్ణారెడ్డి, తోఫిక్, కొండాకల్ పెంటయ్య, మల్లేశం, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఏపీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు



బెంగళూరు, చెన్నై వంటి నగరాలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రా-యపడ్డారు. రాష్ట్రాలకు పవర్ హౌస్ లాంటి మహానగరాలు లేకపోతే రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు ఎప్పటికీ పెరగవని అన్నారు. హైదరాబాద్ నగరం తమతో లేకపోవడం వల్ల భారీగా ఆదాయం నష్టపోవాల్సి వచ్చిందని తెలిపారు. అందుకే అలాంటి ఓ నగరంగా విశాఖపట్నం మారాలని మాటిమాటికి అంటున్నానని తెలిపారు. వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. విభజన కారణంగా హైదరాబాద్ లేకపోవడంతో ఆదాయాల పరంగా ఏటా 13వేల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. ఒకవేళ ఏటా రూ. 13 వేల కోట్లు వచ్చే అవకాశం ఉండి ఉంటే.. దాదాపు పదేండ్లలో 1.30 లక్షల కోట్ల అదనపు ఆదాయం తమ దగ్గర ఉండేదని పేర్కొన్నారు. లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల ఆదాయం ఉండి ఉంటే.. రాష్ట్రంలో ఎన్నెన్నో చేసే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు. కానీ అన్యాయంగా ఆ వెసులుబాటును మన దగ్గర నుంచి తీసేశారని ఆవేదన వ్యక్తం చేశా-రు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడగొట్టడమే కాదు.. ప్రత్యేక హోదా అంశాన్ని కనీసం చట్టంలో కూడా చేర్చలేదని అన్నారు. చట్టంలో ఈ విషయాన్ని పేర్కొని ఉంటే కోర్టుకు వెళ్లి అయినా ప్రత్యేక హోదా తెచ్చుకునేవాళ్లమని స్పష్టం చేశారు. ఇలా రాష్ట్రాన్ని విభజించడమే కాకుండా.. ప్రత్యేక హోదాను చట్టంలో చేర్చకపోవడంతో చాలా నష్టపోవాల్సి వస్తుందని జగన్ అన్నారు. ఈ కారణంగానే మనపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే తప్ప.. ప్రత్యేక హోదా దక్కడం ఎండమావిగానే కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. అందుకే కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కూడా స్పష్టమైన మెజారిటీ రావద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కనీసం మన సపోర్టుపై ఆధారపడే ప్రభుత్వం వస్తే అయినా రాష్ట్రానికి ప్రత్యేక

# సీఎం రేవంత్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సింగపూర్‌కు చెందిన మెయిన్‌హార్డ్‌ట్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు హైదరాబాద్‌లోని మూసీ డెవలప్మెంట్‌కు అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ నమూనాలు రూపొందించాలని సూచించారు. మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్ చంద్ర తో పాటు ప్రతినిధి బృందం సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ: నర్సాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం జరగాలని అన్నారు. ఈ పనులను త్వరగా పూర్తిచేసే ఏప్రిల్ నెలలో భవనాన్ని అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నాణ్యత లోపాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, అసిస్టెంట్ ఇంజనీర్ స్వామి దాసు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల ఉపసర్పచ్చుల ఫోరం ప్రెసిడెంట్



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు కొనసాగుతున్నాయి , మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన మండల ఉప సర్పంచ్ల ఫోరం ప్రెసిడెంట్ మన్నే ధర్మేందర్ మంగళవారం రోజున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో, మహిపాల్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు , వారికి నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, ఎన్నో ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీలో విలువలేదని అందు గురించే మార్పు కోసం కాంగ్రెస్ పార్టీలో చేర-తున్నట్లు మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు మన్నె ధర్మేందర్ తెలిపారు, ఆయనతోపాటు పలువురు నాయకులు నర్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఎస్సీల్లో నుంచి ఎందుకు తొలగించారు: అన్నవరపు




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక మునుపు షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్న రజకులను రాష్ట్ర విభజనలో ఏ ప్రతిపాధికన బీసీల్లో చేర్చారో చెప్పాలని నేషనల్ దోబీసంగ్ జాతీయ అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. తిరుపతి నుంచి విజయవాడకు రజకులను ఎస్సీ ల్లో చేర్చాలని కోరుతూ చేస-తున్న పాదయాత్ర మంగళవారం బాపట్ల జిల్లా మార్టూరు మండలంలోకి ప్రవేశించింది. బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద ఈ పాదయాత్రకు బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు బంకా మాధవరావు స్వాగతం పలికి ఆయనకు దుశ్శాల్వా కప్పి, పూల దండలు వేసి పాదయాత్రకు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ రజకులు సామాజిక, ఆర్థిక సామాన్యత వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ ఫలాలు విద్య, ఆర్థిక సామాన్యత ఎదుగుదలకు దోహదపడితేనే తమ కులం ఉనికి చాటుకోగలుగుతుందని వివరించారు. తమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తేనే రాష్ట్రంలోని సుమారు 30 లక్షల మంది రజకులకు సముచిత స్థానం దక్కుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఫణిధం శ్రీనివాసరావు, అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు చేబ్రోలు రవిచంద్ర, సిద్ది ఆత్మలింగాచారి, వీరమల్లు చంద్రమౌళి, ఉల్చి శ్రీనివాసరావు, రజక నేతలు పోలూరు సింగయ్య అద్దేటి అనిల్ కుమార్ పాపారావు, ముక్తిపాటి సాయిబాబా, వాడాలా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్.జల్సాలకు అలవాటుపడి, దొంగాతనలని వృత్తిగా ఎంచుకొని పెద్దపల్లి టీచర్స్ కాలనీ నందు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు దొంగలని పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ లో నివసిస్తున్న ఎర్రవెల్లి వేణు గోపాల్ రావు, %ం/ా% మురళీధర్ రావు వృతి రిత్య రైస్ మిల్ ఏజెంట్ గా పని చేస్తాడు, తేది నాడు ఉదయం వారి పని నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చి చూడగా వారి ఇంటి తాళం కట్ చేసి ఉండగా వారు ఇంటిలోకి వెళ్లి చూసే సరికి వారి లాకర్ లో దాచుకున్న రెండు బంగారు గాజులు, నెక్లెస్,లాకెట్ తో గలనాళ్ళ పూసల గొలుసు బంగారు బ్రాచిలేట్, బంగారు మాటీలు, చెవి కమ్మలు మొత్తం %ఔస్త్ర%. 18 తులలు కలవు అవి కనిపించలేదని, అలాగే వారి ఇంటి దగ్గరలో గల ఒక ఇంటిలో కుడా దొంగతనం జరిగిందని వేణుగోపాల్ రావు అదే రోజు పిర్యాదు ఇవ్వగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో %జ=%. 49/2024 క్రింద కేసు నమోదు చేయడం జరిగింది.కేసును పెద్దపల్లి ఏసిపి, ఎడ్ల మహేష్ గారి ఆధ్వర్యంలో చాకచక్యంగా చేదించిన పెద్దపల్లి పోలీస్ నిందితుల వివరాలు %ూ%.1. మనిగండ్ల విజయ్ కుమార్ ఏ చిన్న, %ా/శీ% లక్ష్మయ్య %ూ%.2 మిర్పూరి రాజు %ం/శీ% సమ్మయ్య, మనిగండ్ల విజయ్ కుమార్ ఆటో నడుపుకుంటూ జీవిస్తూ, జల్సాలకు అలవాటుపడి గతంలో జనగాం నందు చేసిన దొంగతనం కేసులో 2023 మార్చి నెలలో జనగామ జైలుకు వెళ్లినాడు. జైలు లో మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పై మహిళా మేడలో నుండి చైన్ తెంపి జైలుకు వచ్చిన మిర్పూరి రాజు పరిచయం అయినాడు. వీరిద్దరి జైలు నుండి విడుదల అయిన తర్వాత వారిద్దరూ తరుచు కలుస్తూ దొంగతనాలు చేయాలనీ పథకాలు పన్నుతూ తిరుగుతున్న క్రమంలో దొంగతనాలు చేయనికి వెళ్లి వీణవంక దగ్గర ఆగష్టు నెలలో బైక్ ఆక్సిడెంట్ అయి ఇద్దరు గాయపడ్డారు. ఆ గత 20 రోజుల క్రితం మళ్ళీ వారు దొంగతనం చేసి డబ్బులు సంపదిచాలనే పెద్దపల్లి లో అయితే ఎవరు వారిని గుర్తించరని నిర్ణయించుకొని తేది. 31.01 24 నాడు ఉదయం జమ్మికుంటలో కలుసుకొని %ూ%2 రాజు యొక్క పల్సర్ బైక్ పై కాల్వ శ్రీరాంపూర్ మీదుగా హనమంతునిపేట్ కి వచ్చి అక్కడ విజయ్ ఆటో లో, రాజు బైక్ పై వేరు వేరుగా పెద్దపల్లి కి చేరుకొని, రాజు కాపలా గా ఉండగా విజయ్ భూం నగర్, కూనారం రోడ్, టీచర్స్ కాలనీలో తిరుగుతూ టీచర్స్ కాలనీలో మొదటగా రానబోయిన పోచమల్లు అనునతని ఇంటికి తాళం వేసి ఉన్నది చూసి తాళంను తనతో తెచుకున్న రెంచ్ పానతో గొల్లం కట్ చేసి ఇంటిలో దూరి వెతుకగా ఎలాంటి విలువయిన వస్తువులు లేకపోయే సరికి ఆ ఇంటి నుండి బయలుదేరి అదే కాలనీలో ఉన్న పిర్యాది ఇంటిలోకి తాళం కట్ చేసి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించి కూనారం రోడ్ నుండి ఆటో ఎక్కి బస్టాండ్ కి వెళ్లి అక్కడి నుండి విజయ్ సుల్తానాబాద్ కి బస్సు ద్వార వెళ్లి అక్కడే బైక్ తో వేచి ఉన్న రాజు తో కలిసి దొంగిలించిన సొత్తు తో సహా పరారైనారు. దొంగిలించిన సోత్తుతో విజయ్ హైదరాబాద్ కి వెళ్లి తన స్నేహితురలయిన రమ్య తో కలిసి, తిరిగి తేది 1.2.24 నాడు హన్మకొండ, నక్కలగుట్ట లోని మణ ప్పురం ఫైనాన్స్ లో కొంత బంగారాని కుదపెట్టి 50000/- రూపాయలు లోన్ తీసుకొని, మరికొంత బంగారాన్ని ఆ డబ్బులను ఇచ్చి రమ్య ను హైదరాబాద్ కి పంపి, తెల్లారి 2.2.24 నాడు 2 బంగారు గాజులు, 2 నేక్లేస్ ల ను ఇండియన్ బ్యాంకు లో రాజు పేరు మీద కూడబెట్టి %=ం%. 3,20000/- రూపాయలును లోన్ తీస్కొని ఒక లక్ష విత్ డ్రా చేసి విజయ్ కి రాజు ఇచ్చి మిగిలిన డబ్బులను రాజు తన అకౌంట్ లో ఉంచుకుంటాడు. అందులో 80 వేలు వాడుకొంటాడు. హైదరాబాద్ వెళ్ళిన విజయ్ తన స్నేహితురాలుతో కలిసి జల్సాలు చేస్తూ, ఒక ఫోన్ కొని మిగిలిన డబ్బులను ఖర్చు పెట్టాడు. ఆ తర్వాత తేది. 5.2.24 నాడు కుదబెట్టిన బంగారం పోను మిగిలిన బంగారాని అమ్మి డబ్బులు పంచుకుందామని రాజు కి జమ్మికుంట లో కలిసి రాజు తన అకౌంట్ లో ఉన్న డబ్బులు %=ం%. 1,40,000/- ఏర్పాటు చేసుకొని విజయ్ తో కలిసి మిగిలిన బంగారు ఆభరణాలు, నగదు, గోల్డ్ లోన్ రశీదులతో బయలు దేరి మంచిర్యాల కు వెళు-తుండగా మార్గం మద్యలో పెద్దకల్వల శివారులో పెద్దపల్లి పోలిస్ పట్టుకొని రికవరీ చేయడం జరిగింది.రమ్య మిగిలిన బంగారు ఆభరణాలతో పరారి లో ఉంది. %ూ 1 డూ%.2 లను అరెస్ట్ చేసి ఈ రోజుకు కోర్ట్ నందు హాజరుపరచడమయినది. కేసును పెద్దపల్లి ఏసిపి, ఎడ్ల మహేష్ గారి ఆధ్వర్యంలో చాకచక్యంగా చేదించిన పెద్దపల్లి సీఐ , %=%. కృష్ణ, ధర్మారం ఎస్ ఐ ,సత్యనారాయణ, బసంత్ నగర్ ఎస్ఐ వెంకటేష్, మల్లేష్, %ూ×% పెద్దపల్లి గార్లను క్రైం టీమ్ సిబ్బంది %ూజం%. ప్రభాకర్, రాజు, శివ లను పెద్దపల్లి డీసీపీ మేడం అభినందించడం జరిగినది

## ఫిబ్రవరి పదహారు న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఈనెల పదకొండు న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఫిబ్రవరి పదహారున జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం కై తేదీ:11-02-2024. రోజున %×ఖీంఖ% -ఏ ఈ కె ఏం ఎస్ ల ఆధ్వర్యంలో జరిగే బైక్ ర్యాలీ లో అధిక సంఖ్యలో కార్మికులు రైతులు ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియుఎంఎస్ సంఘాల ముఖ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలోఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ, పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్,ఏ ఈ కె ఏం ఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని 13 నెలలు పాటు రైతులు ఉద్యమం చేపట్టారన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల పదహారున జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల పదకొండున బైకు ర్యాలీ మండల కేంద్రం నుండి ప్రారంభమై రామగుండం ఎంపీటీసీ గోదావరిఖని ఎనిమిదవ కాలనీ సెంటర్ నరికాలని వరకు జరుగుతుంది ఈ ర్యాలీలో వర్గాల ప్రజలకు కార్మికులకు,రైతులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్,ఆర్ రాయమల్లు,టీ నర్సయ్య,భూమయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే నామినేట్ పోస్టులు ఇవ్వాలి



**-బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేట్ పోస్టులు ఇవ్వాలని బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు చెదిరిపోకుండా పార్టీ భవిష్యత్తు కోసం పనిచేసి కేసులను సైతం లెక్కచేయకుండా పార్టీ మనుగడను కాపాడిన వారికే నామినేట్ పోస్టులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీఏ ముఖ్యమని కార్యకర్తలకు వెన్నంటి ఉన్న వారికే నామినేట్ పోస్టులు ఇవ్వాలని కొత్తవారికి ఇవ్వకూడదని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఎన్నికల సమయంలో తన సొంత స్వలాభాల కోసం పార్టీలో చేరిన వారికి నామినేట్ పోస్టులు ఇవ్వకూడదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కోసం సుమారుగా ఐదు సంవత్సరాలు పనిచేసిన తరువాతనే కొత్తవారికి అవకాశం ఇవ్వాలని సూచించారు.




## జోగిపేట నూతన సీఐ గా అనిల్ కుమార్

ఆందోల్ నియోజకవర్గం//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా జోగిపేట నూతన సీఐ గా అనిల్ కుమార్ నియమితులయ్యారు మంగళవారం రోజున జోగిపేట పట్టణ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు సిఐ మాట్లాడుతూ జోగిపేట పట్టణం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు

## ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి సందేహాలను నివృత్తి చేసుకోవాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందు కు వెళ్తున్న రైతుల బృందంతో సమావేశమైన జిల్లా కలెక్టర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్తున్న 25 మంది రైతుల బృందం వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో తన ఛాంబర్ లో సమావేశమై వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,కేరళ, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో సైతం వరి ధాన్యం సాగు పెరుగుతుందని, దీనివల్ల మార్కెట్లో వరి డిమాండ్ రోజురోజుకు తగ్గుతుందని, ఇప్పటికే గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, రైతులు ప్రత్యామ్నాయ పంటల దిశగా తప్పనిసరిగా ఆలోచించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన సమయంలో ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి చిన్న సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని, ఆయిల్ పామ్ సాగు పంట వేసే సమయంలో అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వం అందించే సబ్సిడీ, 4 సంవత్సరాల కాలం తర్వాత వచ్చే ఆదాయ వివరాలు, మార్కెట్ డిమాండ్, ఇతర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ముందుగా తమకు నమ్మకం కలిగేందుకు తమ వద్ద ఉన్న భూ విస్తీర్ణంలో కొంతమేర భూమిలో ప్రత్యామ్నాయ పంట సాగు చేయాలని, దాని నుంచి వచ్చే ఆదాయం పరిశీలించిన తర్వాత మిగిలిన భూమిలో విస్తరించవచ్చని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్న రైతులు అన్ని అంశాలను పరిశీలించాలని, పర్యటన ముగిసిన తరువాత మన పెద్దపల్లి జిల్లాలో సైతం ఆయిల్ పామ్ సాగు పెరిగే విధంగా మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని గ్రామాలలో రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మ్యూజియంను, భూ సమస్యల సహాయ కేంద్రాన్ని కలెక్టర్ రైతులతో కలిసి సందర్శించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, నాబార్డ్ ఏ.జి.ఎం. జయప్రకాశ్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలి

**— విద్యార్థి సంగం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్**



చట కుర్/ తెలంగాణ న్యూస్: ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మంగళవారం నిర్వహించిన సంఘము సమావేశంలో దినేష్ నాయక్ మాట్లాడుతు భారతదేశంలో 15 కోట్లు గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో కులాల వారి మతాలవారీగా వారి వారి పండుగలకు, వారి గురువుల జయంతి కి ప్రతి ఒక్కరికి సెలవులు ప్రకటించింది,బంజారాలకు మాత్రమే సెలవు లేదు భారతదేశంలో ప్రత్యేక వేష భాష సాంస్కృతి సాంప్రదాయం గల జీవన విధానం కలిగి ఉన్నారు బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడ భాషలో మాట్లాడే జాతి లంబాడ జాతి అలాంటి వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేసిన బంజారాల మార్గదర్శి మత మార్పిడిలను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన బంజారాల ఏకైక గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజాలను నిర్వహించుకుంటారని అట్టి రోజును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,బాల్క సుమన్ కేటీఆర్ బానిస అంటూ మండిపడ్డ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర పదజాలంతో మాట్లాడిన గడీల బానిస బాల్క సుమన్ దిష్టి బొమ్మను %చీూఖ×% జిల్లా కార్యదర్శి మెంటం ఉదయ్ రాజ్ ఆధ్యర్యంలో స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దగ్దం చేయడం జరిగింది ఈ సందర్భంలో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదు అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారు అదే అహంకారంతో మళ్ళీ మాట్లాడుతున్నారు అహంకారాన్ని సహించలేకనే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు బి ఆర్ ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సీఎం రేవంత్ పై అనుచిత వాక్యాలు చేయించిన కేటీఆర్ తమ వైఖరిని మార్చుకోక బానిస కుక్కలతో మొరిగిస్తే కేటీఆర్ కు %చీూఖ×% విద్యార్థులుగా తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి రవి, పాతిపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్, బొమ్మక శ్కెలజ రాజేష్, వెంగళ పద్మబాబు, జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శేఖర్, కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, రహీం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్, కౌటం సతీష్, దాసరి విజయ్, పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్, నజీమోద్దీన్, దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, చంద్రమోహన్, గుమ్మడి రవి, దీపక్, మద్దెల శ్రీనివాస్, మాలెం మధు, నాయకురాళ్లు రజిత, శోభ, జ్యోతి, కనకలక్ష్మి, లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, అనీల్, వంశీ %చీూఖ×% నాయకులూ దుర్గ ప్రసాద్ , సుమంత్ , శ్రీమాన్ , సాగర్ , వాసు , రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు వందలకే గ్యాస్ సిలీండర్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలును మంత్రివర్గంలో ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలుపరచాలనే ఉద్దేశ్యంతో ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీలో రూ.పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మరొక రెండు హామీలను నెరవేరుస్తూ రూ.500లకే గ్యాస్ సిలీండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఈ రెండు హామీలను క్యాబినెట్ మంత్రివర్గం ఆమోదించడాన్ని హర్షిస్తూ ఈ రోజు ఉదయం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ మరియు కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60రోజుల ప్రజా పాలనను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి కి ప్రజల్లో అశేష ఆధరణ పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారి విధానం లేకపోవడం వల్ల చాలా అవినీతి జరిగిందని, లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడం కోసం కమీషన్ల పేరిట లక్షల కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కృంగిపోయి ప్రాజెక్టు ప్రశ్నార్థంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని, అధికారంలోకి వచ్చిన తరువాత రెండు హామీలు, ఇప్పుడు తాజాగా మరో రెండు హామీలు అమలు చేయడం వల్ల ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని నెలకొల్పిందన్నారు. ముఖ్యంగా మహిళా సోదరిమణులకు గ్యాస్‌ను రూ.500లకే సిలీండర్ ఇవ్వడం వల్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఢంకా మోగిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి రవి, పాతిపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్, బొమ్మక శ్కెలజ రాజేష్, వెంగళ పద్మబాబు, జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శేఖర్, కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, రహీం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్, కౌటం సతీష్, దాసరి విజయ్, పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్, నజీమోద్దీన్, దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, చంద్రమోహన్, గుమ్మడి రవి, దీపక్, మద్దెల శ్రీనివాస్, మాలెం మధు, నాయకురాళ్లు రజిత, శోభ, జ్యోతి, కనకలక్ష్మి, లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, అనీల్, వంశీ పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి పదిహేను,వరకు పొడిగింపు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్.



ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, ఆరు, ఏడు ఎనిమిది , తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ - 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ - - 9603313883, రామగుండం బాలుర స్కూల్ - 7331170845, రామగుండం బాలుర కాలేజీ - 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ -7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 7995057944 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ముఖ్య మంత్రి ని ఇష్టం వచ్చినట్టు తిట్టి చెప్పుతో కొడతానని అనుచిత వాక్యాలను చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బసంత్ నగర్ బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ పెద్దపల్లి పార్లమెంట్ సమావేశంలో భాగంగా సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు తిట్టి చెప్పుతో కొడతానని అనుచిత వాక్యాలను చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ.. కార్యక్రమంలో తొగరి తిరుపతి లక్ష్మణరావు నేరెళ్ల సత్తి ఆరిఫ్ నరేష్ సాయికుమార్ కన్నం నందు కన్నం సాగర్ తగరం సుధీర్ గసిగంటి వినయ్ మడక ఏలియా కన్నం ప్రశాంత్ చోటు బబ్లు పాల్గొన్నారు

# ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

**శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి**



ఉదయ్ గిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గల పంచాయితీలు ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మార్చి నెల ఆఖరు కల్లా శకునాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి కోరారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధికు మరియు పి డబ్ల్యూ ఎస్ మరియు డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ మరమ్మత్తులు మరియు అవ-సరమైన చోట కొత్త స్కీము ఏర్పాటుకు ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా రాబోవు ఆర్థిక సంవత్సరం లో గ్రామ పంచాయతీ లో మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు, త్రాగు నీరు మరియు పారిశుధ్యం మెరుగు అభివృద్దే ధ్యేయం గా ప్రణాళికలు తీర్మానం చేసినట్లు తెలిపారు.

# ఉదయగిరి టిడిపి అభ్యర్థి ఎవరు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయ్గి నియోజకవర్గంలో వైసీపీ తరఫున మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఇన్చార్జిగా నియమించారు. చేయలేదు టిడిపి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు నేనే పోటీ చేస్తానని పేర్కొన్నప్పటికీ కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ప్రజలతో సేవ కార్యక్రమాలు చేసుకుంటూ తన ప్రయ-ంత్నంలో తను ఉన్నారు ఉదయగిరిలో టిడిపి అభ్యర్థి ప్రకటించలేదు

# వివో ఏలు 100% రికవరీ సాధించాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలంలో వైయస్సార్ క్రాంతి పథకంలో పనిచేసే వివో ఏలు శ్రీనిధి బ్యాంకు లింకేజీ రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సాధించి నూరు శాతం రికవరీ సాధించాలని ఏపీఎం కాజా రహమతుల్లా పేర్కొన్నారు ఆయన స్థానిక శ్రీ శక్తి భవనంలో వివోఏలు సీసీలతో సమావేశం నిర్వహించారు పొదుపు సంఘాల సభ్యులతో కలిసి జలజీవన్ కమిటీలను గ్రామాలలో ఏర్పాటు చేయాలన్నారు అందుకు సంబంధించి బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలన్నారు

# దుర్గంధంగా ఉదయగిరి మార్కెట్ వీధి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్నం కూరగాయల మార్కెట్ వీధి దుర్గంధం వెదజల్లుతుంది మార్కెట్లో కుళ్ళిపోయిన కూరగాయల వ్యర్థ పదార్థాలను మార్కెట్ వెలుపల సిమెంట్ రోడ్లపై వ్యాపారస్తులు పారవేస్తున్నారు కుళ్ళిన వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతుంది దుర్వాసన తీవ్రంగా రావడంతో చుట్టుపక్కల నివాసితులకు ఇబ్బందికరంగా మారుతుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పారిశుధ్యం మెరుగుపరచాలని కోరారు





# ట్రెజరీ ఉద్యోగుల క్రీడా పోటీలు తేదీ మార్పు


ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఈనెల 5 6 తేదీలలో జరగవలసిన ట్రెజరీ ఉద్యోగుల క్రీడా పోటీలను వాయిదా వేసినట్లు ఉదయగిరి తాలూకా ఎన్జీవో అధ్యక్షులు బొమ్మ తట్టు శ్రీహరి తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 8వ 9 తేదీలలో పోటీలు నిర్వహించేందుకు సిద్ధం చేసామన్నారు జిల్లా ఉన్నతాధికారుల అత్యవసర కార్యక్రమాలు ఉన్నందున ఈ పోటీలను తేదీల్లో మార్పు చచేసినట్లు చెప్పారు ఈ విషయాన్ని ట్రెజరీ ఉద్యోగులు అందరూ పోటీల్లో పాల్గొనాలని కోరారు

# గండిపాలెం లో ఆశ డే కార్యక్రమం





ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బాధ్యతగా పనిచేసే ప్రజలకు వైద్య సేవలు అందించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శివకల్పన సూచించారు ఉదయగిరిలోని వ్యాక్సిన్ గదిలో వైద్య సిబ్బందితో ఆశా దేసమావేశం నిర్వహించారు ఈనెల 9వ తేదీన జరిగే డి వార్మింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నౌషాద్ బాబు వెంకటసుబ్బయ్య శివకుమారి తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని అజయ్ కుమార్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఈనెల 16న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశ యాత్ర కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ పేర్కొన్నారు ఉదయగిరి లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వల్ల చట్టాలు రద్దు చేయినందుకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు

# ముమ్మరంగా వరి నాట్లు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయం ఆయకట్టు పరిధిలోని రైతన్నలు వరి పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు జలాశయ ఆయకట్టు పరిధిలో కుడి ఎడమ ప్రధాన కాలువల కింద 11 వేల ఎకరాలలో పంటలు సాగు కావాల్సి ఉంది జలాశయం లో నీటిని దృష్టిలో ఉంచుకొని గండిపాలెం సమీపంలో రైతన్నలు వరి నాట్లు వేసి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు

# ఉదయగిరిమండలానికి 15వ ఆర్థిక సంఘ నిధులుమంజూరు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీలకు ఇటీవల మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచులు ప్రాధాన్యతతో ఖర్చు చేయాలని ఈవో పి ఆర్ డి ఎన్ మల్లికార్జున్ పేర్కొన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వండడానికి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూర-య్యాయి ప్రధానంగా సాగునీటి సరఫరా వేతనాలు క్లాస్ మిత్ర వీధిలైట్లు మరమత్తులు బిల్లులు ఎం బుక్ ద్వారా పూర్తయిన బిల్లులు చెల్లించాలి అన్నారు



# సచివాలయాల్లో స్పందన తప్పనిసరిగా నిర్వహించాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలంలోని గ్రామ సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని అర్జీలు స్వీకరించాలని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ పేర్కొన్నారు ఆమె ఈ సందర్భంగా కొన్ని సచివాలయాలు తనిఖీ నిర్వహించారు జి చెరువుపల్లి బనగానపల్లి శకునాలపల్లి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు రిజిస్టర్ పరిశీలించారు సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు జగనన్నకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలన్నారు



# తాసిల్దార్ కు తెలుగుదేశం నాయకులు సన్మానం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ నెహ్రూ బాబుకి తెలుగుదేశం మండల కన్వీనర్ చింతన బోయిన బయన్న యాదవ్ పూలమాలలు శాలువలు తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు

# అభివృద్ధి ప్రదాత ఆదాలన్నకు అభినందనలు కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజా ఆదరాభిమానాలతో ఏడాది పూర్తి

రూ.150 కోట్ల పైబడి నిధులతో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భముగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరపున హార్దిక శుభాభినందనలు తెలియజేస్తున్నామని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ గా 2023 ఫిబ్రవరి 6వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు వివిధ రకాలుగా రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేసిన ఘనత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి దక్కుతుందని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలో రూరల్ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజా నాయకులుగా నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగోరిన



ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలందరు రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దత్తు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను కోరారు. అభివృద్ధి ప్రదాత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మరోసారి నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన ప్రకటనలో తెలిపారు.

# ఓ.పి.ఎస్ అమలు చేసే వారికే మా ఓటు



చేజర్ల ఫిబ్రవరి 06 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో పాత పెన్షన్ పునరుద్ధరణ లక్ష్యం గా రాజకీయ అజెండాగా కావాలని ఆకాంక్షిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళ వారం చేజర్ల మండలంలోని యుటిఎఫ్ నేతలు ఓట్ ఫర్ ఓపిఎస్ అనే గోడ పత్రికలను ఆవి ష్కరించారు.మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గోడ పత్రికలు అంటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు.ప్రస్తుతం సిపిఎస్ బదులుగా తీసుకువచ్చిన జిపిఎస్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని వారు తెలిపారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓపిఎస్ సాధనే అజెండాగా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో కలుస్తామని వారు తెలియజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అన్నింటిని కలుపుకొని ఓపిఎస్ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాల రవిబాబు చేజర్ల మండల యుటిఎఫ్ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రమణయ్య సుబ్ర మణ్యం బజ్జయ్య షకీల రాఘ వేంద్ర ప్రసాద్ రెడ్డి సునీల్ కుమార్ రమేష్ బాబు శ్రీరాములు ఖాదర్ భాష వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులలో ఏరులై పారుతున్న మద్యం

**మామూళ్ల మత్తులో ఆబ్కారి శాఖ**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సీఐ**
**సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య**



పాలకుర్తి ఫిబ్రవరి 6(వాస్తవ తెలంగాణ): గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలనిసిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారకభవనంలో సిపిఎం కార్యకర్తల సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న. ఆప్కారి శాఖ మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వాడకో బెల్టు షాపు అవతారం ఎత్తిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బెల్ట్ షాపులను అరికట్టవలసిన అధికారులే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని. వైన్స్ షాపులు బెల్ట్ షాపులకి అధిక మద్యం విక్రయించి, ప్రజల జేబులు కొల్లగొడుతున్నారని తెలియజేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా తయారవుతున్న బెల్ట్ షాపులను అరికట్ట కుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, పనికిరా రాజు, ఒగ్గుల లక్ష్మణ్,ఒగ్గుల కొమురయ్యతదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నేత బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు

**-పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

పాలకుర్తి, ఫిబ్రవరి6(వాస్తవ తెలంగాణ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి.ఆర్.ఎస్ నేత బాల్క సుమన్ పై పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన ఎస్.సి సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదేపాక భాస్కర్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి నోటికొచ్చినట్లుగా మాట్లాడితే నాలుక చిరేస్తామని, తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపిపిగడ్డం యకసోమయ్య శ్రీనివాసు రావు సుధాకర్ రెడ్డి కమ్మగాని కుమార్ వెంకన్న,రాజిరెడ్డి,మరియు యువజన నాయకులు కమ్మగాని మహేష్,కత్తుల నరేష్,కమ్మగాని శోభన్ బాబు,యాకుబ్ రెడ్డి,పరుశ-రములు,జీడీ నరేందర్,భాస్కర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఐఎస్ సదన్. ఫిబ్రవరి 6 వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: బాలాజీ నగర్ కాలనీ లో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేయించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు.నోముల రవీందర్ గౌడ్, సందీప్,శ్రీకాంత్,శివాజీ,రంజిత్, దీపు,యాది ,వినిత్ రెడ్డి,రాజు,ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం



**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

జనగాం జిల్లా (వాస్తవ తెలంగాణ) లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజిపి రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మరియు డిసిపీ సీతారాం తో కల్సి శిలా ఫలకాన్ని ప్రారంబిచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ, లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది. ఇందులో భాగంగానే బాధితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందించబడుతుంది. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అవసరంనుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుంది.ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని. ముఖ్యం బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, కృష్ణ తో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు, భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని డిసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

జనగాం జిల్లా (వాస్తవ తెలంగాణ) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై మంగళవారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జిల్లా డీసీపీకి కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ, అసభ్య పదజాలం వాడడం బెదిరింపులకు దిగడం సహా నేరపూరిత బెదిరింపులకు పాల్పడ్డారంటూ బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల( వాస్తవ తెలంగాణ) కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ. నోరు అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో జిల్లాలలో తిరగనివ్వమని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిని తట్టుకోలేక ఇలాంటి అసభ్యకరమైన మాటలకి పాలడుతున్నారని రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాక్యాలకి బాల్క సుమన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బాల్క సుమన్ అధికార పార్టీలో ఉన్నట్లు భ్రామలో ఉండి బలుపు ప్రదర్శన చేస్తున్నారని ఆరోపించారు. ఇదే బలుపు కొనసాగితే త్వరలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేహ శుద్ధి చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ , ఓడపల్లి రవీందర్, మహేందర్, చింత నిఖిల్ , భువనగిరి శీను, ప్రకాష్, ఐలయ్య,



శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీగా దగ్గుమల్ల ప్రసాదరావు కె అవకాశం

**ప్రాథమిక సభ్యత్వం కూడా తీసుకున్న ఎంపీ అభ్యర్థి**
**గతంలో ఉన్న విమర్శలకు చెక్ పెట్టిన ప్రసాదరావు**

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : స్థానికత అనే అంశం ఆయనకు అందివచ్చే అంశం బాపట్ల ఎంపీ అభ్యర్థి పై ఉత్కంఠ కు తెరపడనుంది. గతంలో పెద్ద పెద్ద సభలతో అనూహ్యంగా ఎంపీ అభ్యర్థి అంటూ తెరపైకి వచ్చారు. ప్రతి ఒక్కరి కి గుర్తుండే విధంగా కార్యాచరణ సిద్ధం చేసి ముందుకు సాగారు. ఈ క్రమంలో ఎన్నో విమర్శలు ఆయనను చుట్టుముట్టాయి. అసలు ఎంపీ అభ్యర్థి అయితే ప్రాథమిక సభ్యత్వం ఉండాలి కదా?అంటూ వ్యతిరేకులు పుకార్లు పుట్టించారు. ఈ పుకార్లు కి చెక్ పెట్టె విధంగా ప్రసాదరావు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. సుదీర్ఘంగా హై కమాండ్ ఆలోచనలు ఆయన పై చూసే విధంగా ఆయన కార్యాచరణ ఉంది. గతం లోను ఆయన పని చేసిన పదవులకు వన్నె తెచ్చే విధంగా ఆయన ముందుకు సాగారు. ఈ క్రమంలో తన సామాజిక వర్గంలో అనగారిన వారికి చేయూత అందించే విధంగా ఈ రాజకీయాలు ఒక ప్లేట్ ఫారం గా ఉపయోగ పడుతుంది అనే ఆలోచన చేశారు ఆయన. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముందు చూపు, రాష్ట్ర అబివృద్ధి కి ప్రణాళిక అనే వి ప్రసాద్ రావు ను ఆకర్షించే విధంగా చేసాయి. అనుకున్నది తడవుగా ప్రసాదరావు చంద్రన్న ఆదేశం తో ప్రజల్లోకి పరిచయ వేదిక పేరుతో బాపట్ల పార్లమెంట్ గడ్డ పై అడుగుమోపారు. ఈ క్రమంలో అతి తక్కువ సమయంలో ఈయన పేరు పరిచయం అక్కర్లేకుండానే ప్రజల మనిషిగా పేరు గడించారు. అదే విధంగా బాపట్ల జిల్లా వాసుడుకావటం ఇక్కడి ప్రజల బాధలు ఆయనకు తెలియటం తద్వారా తన స్థాయిలో పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లటం అనే అంశాలు ఆయనకు కలిసి వచ్చే అంశాలు. ఈ క్రమంలో అధినేతాలోచనే కాకుండా స్థానిక నాయకులు కూడా ఇలాంటి



అనుభవం,ఆర్థిక వ్యవస్థ లో పట్టు వెరసి ప్రసాదరావు కు ఎంపీ అభ్యర్థి గా ప్రకటిస్తే గెలుపు నల్లేరు మీద నడక అవుతుంది అనే భావన వ్యక్త పరుస్తున్నారు. ఇప్పుడు ఆయన సభ్యత్వం కూడా తీసుకోవటం ప్రజల మాటకు బలాన్ని చేకూరుస్తున్నాయి. స్థానికత అనేది ఇక్కడ ప్రజల్లో పా తుకు పోయింది. వేరే నాయకులు ఇక్కడి కి వస్తే చుట్టం చూపుగా వస్తారు ప్రజాలపై సీతకన్ను వేస్తారు అనే భావన బాగా ఉంది. గతం నుండి ఇక్కడ నాయకులకు, బయటి నాయకులకు తేడా చూసిన ప్రజలకు స్థానికుల పై మాత్రమే మక్కువ ఉంది. ఏది ఏమైనా స్తానుకుడైన ప్రసాదరావు కు ఎంపీ టికెటిస్తే ఇటు అసంబ్లీ ఎన్నికల కు కూడా ఆయన చరిష్మా తోడ్పాటు అయ్యి టీడీపీ విజయ పదానికి అవకాశం ఉంది. ఈఅంశాలు టీడీపీ అధినాయకుడు ఆలోచన చేస్తున్నట్లు కూడా విశ్వసనీయసమాచారం. ఏది ఏమైనా ప్రసాద్ రావు కు ఎంపీ అభ్యర్థి గా అవకాశం రావాలి అని బాపట్ల ప్రజలు కోరుకుంటున్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

వాస్తవ తెలంగాణ యాదాద్రి జిల్లా : సీఎం రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డగూడూరులో మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాశం సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని.. రేవంత్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ధ్వజమెత్తారు. చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో తిరగనియ్యమని హెచ్చరించారు. అనంతరం సీఎంపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, వల్లంబట్ల రవీందర్ రావు, గూడేపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, గోలి రాంరెడ్డి, బండి మధు, సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, ఆసర్ల మచ్చగిరి, నాయకులు బాలెంల సురేష్, ఎలిజాల ప్రకాశం, బాల్నే కొమురయ్య, కన్నెబోయిన నరసయ్య, బండారి నవీన్, పరికల మధు, పయ్యావుల సాయి, మందుల వెంకటేష్, బాలెంల నరేష్, మేకల తరుణ్, కత్తుల రమేష్, కత్తుల నరేష్ , బండి మహేష్, సోహెల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన దేవరపల్లి రంగారావు

బాపట్ల జిల్లా, చీరాల, వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగరావు అన్నారు.చీరాల గడియార స్తంభం సెంటర్ వద్ద గలా జేకేసి కాంప్లెక్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కార్యాలయాన్ని దేవరపల్లి రంగరావు చేతు ల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవరపల్లి రంగరావు మాట్లాడుతూ రాహుల్ ని ప్రధాని చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు.దేశంలోని అనిచ్చితి తొలగా లంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహా సముద్రమని ఎందరు నాయకులు వచ్చిన కలుపుకుని పోతామని కాంగ్రెస్ ను అధి కారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.నేడు బాపట్లలో జరిగే షర్మిల యాత్రను జయప్రదం చెయ్యాలని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమ స్య పెరిగిపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే



షర్మిల ను ముఖ్యమంత్రి చెయ్యాలని, కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్ట ణాధ్యక్షుడు బండ్లమూడి విజయ్ కుమార్, అం బటి పుష్పరాజు,అలిమ్ బాబు,మణి బాబు,పేర్లి బుజ్జి రాజు,రహమత్ అలీ,హాని గ్రేస్, వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు..

# మైనింగ్ పేరుతో వాన కొండయ్య గుట్టధ్వంసానికి కుట్ర

**-తక్షణమే ప్రభుత్వం స్పందించాలని అఖిలపక్ష సమావేశం**

దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల మండల కేంద్రంలోని మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి అధ్యక్షతన వహించిన సిపిఐ నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. బిఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక శ్రీశైలం. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్, రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ. కడవెండి సమీపంలోని మాదాపురం ధర్మపురం పొట్టి గుడ్డ తండా రెవెన్యూ పరిధి లో గ్రామాలకు వాన కొండయ్య గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఉన్నది .గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ మైనింగ్ గ్రానైట్ కు అనుమతులు ఇచ్చి వాన కొండయ్య గుట్టను విధ్వాసం చేయడానికి అనుమతులు ఇచ్చిన సందర్భంగా దాన్ని వ్యతిరేకిస్తూ అక్కడ ఉన్న గిరిజన బిడ్డల శ్రేయస్సు కోసం ఈ పార్టీలు ఏకమయ్యాయి. గతంలో మాజీ మంత్రి దయాకర్ రావు నాయకత్వంలో అనుమతులు రావడం జరిగింది మళ్లీ ఆయన వ్యతిరేకించి ఆయన కార్యకర్తల మీద కేసు పెట్టడం జరిగింది. ప్రజా సంరక్షణలో కాంగ్రెస్ పక్షాన జరుగుతున్న గుట్ట దోపిడిగా ఇసుక



దోపిడీగా ప్రజా వనరులు ఏదైతే ఉన్నాయే పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నది వామపక్షాలు గాని మిత్రపక్షాలు గాని ప్రతిపక్షాలు గాని మమ్ములు ఎక్కడికి పిలిచినా రావడానికి సిద్ధంగా ఉన్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మావిడాల యశస్విని రెడ్డి గుట్ట విషయంలో కూడా వ్యతిరేకంగాగానే ఉన్నది ఏ అంగీకరించడానికి సంబంధం లేదు కాంగ్రెస్ పార్టీ ఎక్కడికి రమ్మన్నా అక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నామని పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ , మాసంపల్లి మహేందర్, రెడ్డి రాజుల రమేష్, సోమ నరసయ్య, తోటకూరి సందీప్, ఉప్పుల ప్రకాష్, కొంగరి ఉమేష్, లోడంగి అశోక్, చింత నిఖిల్, చింత శ్రీకాంత్, గనుపాక నాగరాజు, రెడ్డి రాజులు ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

# వేసవి కాలం ప్రారంభం కాకముందే తాగు నీటి కష్టాలు

**ఇప్పుడే ఇలా ఉంటే..రాబోయే రోజుల్లో ఎలా..?**

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మంగళవారం బాపట్ల పట్టణము లోని మంచినీటి చెరువును ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలసి వెళ్లి పరిశీలించారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ...వేసవి కాలం ప్రారంభం కాకాముందే త్రాగు నీటి కష్టాలు ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్ణనాతితం. బాపట్ల మున్సిపాలిటీ అధికారులు, నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం అధికారాలులు ముందుచూపు లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలెనే నేడు ఈ దుస్థితి వచ్చింది.బాపట్ల పట్టణం లో జనాభా పెరిగిన మంచినీటి చెరువు ఒక్కటే వుంది. పేరుకేమో జిల్లా తెచ్చాము అని గొప్పలు చెపుతున్న నాయకులు ఇప్పటి వరకు రెండో మంచినీటి చెరువును ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు.మోటార్లు చెడిపోవడం వలన గత రెండు నెలలుగా నీటిని చేరువు లోకి పంపక పోవడం వలన నేడు చెరువు అడుగంటిన పరిస్థితి నేడు నెలకొన్నది అన్నారు. ఈ మంచినీటి చెరువు నందు 100హెచ్ పి పంపింగ్ వుంది కానీ 80 హెచ్ పి పంపింగ్ పనిచేస్తుందని అది కూడా నిన్నటి నుండి మోటార్లు పనిచేస్తున్నాయని అన్నారు.రెండు మోటార్లు ఇంకా పనిచేయడం లేదు ఇలా అధికారులు, అధికారపక్ష నేతలు పట్టించుకోకపోవడం వలనే ప్రజలకు త్రాగునీటి ని ఏర్పటు చేయలేకపోతున్నారన్నారు.ప్రతి రోజు ప్రజలకు మంచినీటి ని సరఫరా చేయలేని అధికారులు, అధికారపక్ష నేతలు మనకు అవసరమా ?అసలే ఒక్క ప్రక్కన దోమలతో ప్రజలు



ఇబ్బందులు పడుతుంటే ఇంకో ప్రక్కన త్రాగు నీరు రోజుమార్చి రోజు ఏర్పాటు చేస్తున్నారు. అధికారపక్ష నేతలు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల సమస్యలు నేడు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక పాలనకు తగిన గుణపాఠం తప్పకుండా చెపుతారన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు తాత జయప్రకాష్ నారాయణ, తోట నారాయణ, గొలపల శ్రీనివాస రావు, విన్నకోట విరయ్య నాయుడు, పసుమర్తి యలమంద, బొడ్డు గోవింద్, దార అశోక్, యవల శ్రీనివాస రావు, చాప సోమయ్య, మస్తాన్ వలి, ఏసోబు, ఖాన్, రాఘవేంద్ర, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి , సోమ శేఖర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028